www.andhrajyothy.com
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHI





ఎంపికైన విద్యార్థులతో కియా ప్రతినిధి సుధాకర్, కళాశాల యాజమాన్యం

# ఉషారామా విద్యార్థులకు ఉద్యోగాలు

**ఉంగుటూరు, మార్చి 11 :** ప్రముఖ కార్ల కంపెనీ హ్యుందాయ్ మొబిస్ కియా మోటార్స్ సంస్థ తేలప్రోలు ఉషారామా ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన క్యాంపస్ సెలెక్షన్స్‌లో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న 34 మంది విద్యార్థులు వివిధ ఉద్యోగాలకు ఎంపికైనట్టు కళాశాల చైర్మన్ సుంకర రామబ్రహ్మం తెలిపారు. కంపెనీ ప్రతినిధి సుధాకర్ నేతృత్వంలో ప్రాంగణ ఎంపికలు జరిగాయని, విద్యార్థులకు ముఖాముఖీ ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేశారన్నారు. ఎంపికైన విద్యార్థులకు ఒక్కొక్కరికి సుమారు రూ.2లక్షల వార్షిక వేతనం లభిస్తుందని, విద్యాసంవత్సరం పరీక్షలు ముగిశాక ఆగస్టులో జాయినవుతారన్నారు. విద్యార్థులను చైర్మన్ సుంకర రామబ్రహ్మం, డైరెక్టర్ కె.రాజశేఖరరావు, ప్రిన్సిపాల్ జీవీకేఎస్‌పీ ప్రసాద్, ట్రైనింగ్ అండ్ ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ధర్మరాజు అభినందించారు.

సాక్షి
విజయవాడ సిటీ
ఎన్టీఆర్ జిల్లా
ఆదివారం। 12। మార్చి। 2023



# క్యాంపస్ ఇంటర్వ్యూల్లో విద్యార్థుల ఎంపిక



**ఉంగుటూరు:** ప్రముఖ కంపెనీలైన హుండాయి, కియో మోటర్స్ సంస్థల్లో 34 మంది ఉషారామ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ జీవీకేఎస్వీ ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయా సంస్థల ప్రతినిధులైన సుధాకర్ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేసినట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ రాంబ్రహ్మం, డైరెక్టర్ కె.రాజశేఖర్, అధ్యాపకులు అభినందించారు.

**మొదటిసారి గేట్ రాశాడు. ఆశించిన ర్యాంకు రాలేదు. రెండోసారి పట్టుదలతో కృషి చేశాడు. ఏకంగా అఖిలభారత స్థాయి అత్యుత్తమ ర్యాంకును సాధించాడు! గేట్ పరీక్షలో ఇన్‌స్ట్రుమెంటేషన్ విభాగంలో టాప్ ర్యాంకులో నిలిచిన ప్రణీత్‌కుమార్ తన విజయ ప్రస్థానం గురించి ఏం చెపుతున్నాడో చూద్దామా?**

# మెరుగుపరుచుకుని గేట్‌లో మెరిశాడు!

మాది ఖమ్మం జిల్లా మధిర. రహదారి పక్కన చిన్న బడ్డీ దుకాణంలో టైలరింగ్ మెటీరియల్ విక్రయించే చిరువ్యాపారి మా నాన్న. కుటుంబ ఆర్థిక పరిస్థితి అనుకూలంగా లేకపోయినా నేను చదువులో రాణిస్తున్నానని తల్లిదండ్రులు బాగా ప్రోత్సహించి చదివించారు. గ్రాడ్యుయేట్ ఆప్టిట్యూడ్ టెస్ట్ ఇన్ ఇంజినీరింగ్ (గేట్)లో మంచి స్కోరు సాధిస్తే ఐఐటీలూ, ఐఐఎస్సీ లాంటి ఉన్నత విశ్వవిద్యాలయాల్లో ఎంటెక్ చేయడంతో పాటు ప్రభుత్వ రంగసంస్థల్లో మంచి ఉద్యోగం సాధించవచ్చు. ఇదే లక్ష్యంతో.. అలహాబాద్ ఎన్ఐటీలో బీటెక్ ముగిసిన తర్వాత 2021లో గేట్ రాశాను. ప్రిపరేషన్ ఆలస్యంగా మొదలుపెట్టటం వల్ల వ్యవధి లేక రివిజన్ సరిగా చేయలేకపోయాను. టెస్ట్ సిరీస్ కూడా రాయలేకపోయాను. దీంతో వెయ్యిలోపు ర్యాంకు వచ్చింది.

మళ్లీ 2022లో పరీక్షకు సిద్ధమయ్యాను. ఆఖరి నాలుగు నెలలూ జెనెక్ ఎడ్యుకేషన్‌లో ఆన్‌లైన్ రివిజన్ కోర్సు తీసుకున్నాను. ఇది రివిజన్‌కీ, ప్రాబ్లమ్ ప్రాక్టీస్‌కీ ఉపయోగపడింది. ఈ రెండో ప్రయత్నంలో నా లోపాలు సవరించుకున్నాను. బాగా సాధన చేశాను. సమగ్రంగా రివిజన్ చేసి టెస్ట్ సిరీస్ రాసి మెరుగుపరుచుకున్నాను. దాంతో ఆలిండియా ఫస్ట్ ర్యాంకు సాధ్యమైంది. తల్లిదండ్రుల ఆకాంక్షను నెరవేర్చినందుకు ఆనందంగా ఉంది.



**గేట్‌లో మంచి ర్యాంకు రావాలంటే.. పూర్తి సిలబస్ చదవాలి. ప్రశ్నలను బాగా సాధన చేయాలి. ప్రతి సబ్జెక్టులో షార్ట్ నోట్స్ రాయాలి. ఇది రివిజన్‌కు చాలా ఉపయోగం. టెస్ట్ సిరీస్ రాయటం తప్పనిసరి.**

గేట్ ప్రధానంగా ప్రాబ్లమ్స్ ఓరియంటెడ్ పరీక్ష. స్టాండర్డ్ ప్రాబ్లమ్స్‌ను ప్రాక్టీస్ చెయ్యాలి. పరీక్షలో క్లిష్టమైన ప్రశ్నలకు ఎక్కువ సమయం తీసుకోకూడదు. అలాంటి పరిస్థితిలో వెంటనే మరో ప్రశ్నకు వెళ్లిపోవాలి. వదిలిపెట్టిన ప్రశ్నలను చివర్లో చూడాలి.

గేట్ అభ్యర్థులు చేసే పొరపాట్ల గురించి చెప్పాలంటే... రివిజన్ చేయకపోవడం ప్రధానమైనది. ప్రాక్టీస్ చేయకపోవడం, టెస్ట్ సిరీస్ రాయకపోవడం కూడా సవరించుకోవాల్సినవే. మంచి ర్యాంకు ఆశించేవారు పూర్తి సిలబస్ చదవాలి. ప్రశ్నలను సాధన చేయాలి. ప్రతి సబ్జెక్టులో షార్ట్ నోట్స్ రాయాలి. ఇది రివిజన్‌కు చాలా ఉపయోగపడుతుంది. టెస్ట్ సిరీస్‌లు రాయటం తప్పనిసరి.

నేనిప్పుడు ఈఎస్ఈ (ఐఈఎస్)కు సిద్ధమవుతున్నాను. ఈ పరీక్ష ప్రిలిమ్స్‌లో టెక్నికల్ నాలెడ్జ్‌తో పాటు జనరల్ స్టడీస్‌కు ప్రత్యేకంగా చదవటం ముఖ్యం. మెయిన్స్‌లో డిస్క్రిప్టివ్ ప్రశ్నలకు తగినంత సాధన అవసరం.

## మాచర్ల ప్రణీత్‌కుమార్



**తల్లిదండ్రులు:** మాచర్ల శ్రీనివాసరావు, రమామణి

**పాఠశాల:** సెయింట్ ఫ్రాన్సిస్ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్. పదోతరగతి. జీపీఏ 9.7

**ఇంటర్:** నారాయణ జూనియర్ కళాశాల, విజయవాడ. 959 మార్కులు

**బీటెక్:** ఎన్ఐటీ, అలహాబాద్

## గేట్ : రిఫరెన్స్ పుస్తకాలు

- ఎలక్ట్రికల్ మెషిన్స్: పీఎస్ బింబ్రా
- కంట్రోల్ సిస్టమ్స్: నగారత్ అండ్ గోపాల్
- మెజర్‌మెంట్స్: ఏకే సాహ్నీ
- ఎనలాగ్ ఎలక్ట్రానిక్స్: రాబర్ట్ ఎల్ బాయిలెస్టాడ్

– మామిళ్ళపల్లి కృష్ణ ప్రసాద్, న్యూస్‌టుడే, మధిర పట్టణం